# 96. అల్ అలఖ్ (రక్తపు ముద్ద) సూరా

## పరిచయం

ఈ సూరా మక్కా కాలానికి చెందినది. ఇందులో 19 ఆయతులు ఉన్నాయి. ఈ సూరా ముఖ్యంగా దైవవాణి అవతరణ గురించి బోధించింది. ఇందులోని రెండవ ఆయతులో ఈ సూరాకు పేరుగా పెట్టబడిన పదం ప్రస్తావనకు వచ్చింది. దైవవాణి అవతరణను ఈ సూరా వివరించింది. అల్లాహ్ మానవులకు ప్రసాదించిన బుద్ధిజ్ఞానాల అనుగ్రహాల గురించి కూడా ఇందులో ప్రస్తావించడం జరిగింది. సన్మార్గాన్ని అవలంబించడం, మంచిపనులు చేయడం ఎంత ముఖ్యమో ఈ సూరాలో స్పష్టంగా తెలియజేయడం జరిగింది. అల్లాహ్‌కు దగ్గరై ఆయనకు విధేయంగా అరాధించవలసిన అవసరాన్ని వివరించింది. అల్లాహ్ కొందరికి సమృద్ధిని ప్రసాదించాడని, కాని వారు తిరుగుబాటు వైఖరిని అవలంబించి, అల్లాహ్‌కు దూరమయ్యారని విమర్శించింది.

# 96. అల్ అలఖ్ సూరా

# سُورَةُ العَلَق

అవతరణ :మక్కా ఆయతులు :19

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన
అల్లాహ్ పేరుతో

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

1 (ఓ ముహమ్మద్ – సఅసం!) చదువు, సృష్టించిన నీ ప్రభువు పేరుతో.[1]

اِقْرَاْ بِاسْمِ رَبِّكَ الَّذِيْ خَلَقَ ۝١

2 ఆయన మనిషిని నెత్తుటి ముద్దతో సృష్టించాడు.[2]

خَلَقَ الْاِنْسَانَ مِنْ عَلَقٍ ۝٢

3 నువ్వు చదువుతూ పో. నీ ప్రభువు దయాశీలి.[3]

اِقْرَاْ وَرَبُّكَ الْاَكْرَمُ ۝٣

4 ఆయన కలం ద్వారా (జ్ఞాన) బోధ చేశాడు.[4]

الَّذِيْ عَلَّمَ بِالْقَلَمِ ۝٤

1. మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) హిరా కొండ గుహలో దైవధ్యానంలో ఉండగా ఆయన (స)పై అవతరించిన మొట్టమొదటి దైవవాణి (వహీ) ఇది. దైవదూత జిబ్రీల్ (అలైహిస్సలాం) వచ్చి, 'చదువు' అని ఆయన్ని పురమాయించగా, "నేను చదువుకున్న వాణ్ణి కాను" అని ఆయన (స) చెప్పారు. దైవదూత ఆయన్ని పట్టుకుని గట్టిగా కుదిపి, "చదువు" అని మళ్ళీ పురమాయించాడు. "నాకు చదవటం రాదు" అనే ఆయన (స) బదులిచ్చారు. ఈసారి దైవదూత మూడుసార్లు ఆయన్ని కుదుపుతూ ఈ ఆయతులను పఠించాడు. ఆయన (స) చేత కూడా చదివించాడు.

2. జగతిలో ఎన్నో జీవరాసులున్నాయి. కాని దేవుడు మనిషి పుట్టుక తీరును గురించి ప్రత్యేకంగా ప్రస్తావించటాన్నిబట్టి ఈ లోకంలో మానవ సృష్టికి ఉన్న ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకోవచ్చు.

3. 'నాకు చదువురాద'న్న ప్రవక్త నిస్సహాయతకు సమాధానంగా దేవుడు మళ్లీ మళ్లీ 'చదువు' అని అన్నాడు. దీని అంతరంగం ఏమిటంటే దేవుడు గొప్ప కృపాకరుడు. మానవుని బలహీనతల దృష్ట్యా అతన్ని క్షమించి, కనికరించటం ఆయన ప్రధాన గుణం.

4. 'జ్ఞానం'లో కొంతభాగం మనిషి మనోమస్తిష్కాలలో నిక్షిప్తమై ఉంటుంది. మరికొంత భాగం అతని నోటి ద్వారా వ్యక్తమవుతుంది. ఇంకా కొంత భాగాన్ని మనిషి 'కలం'ద్వారా అక్షర రూపం ఇస్తాడు. మేధస్సులో నాటుకున్నదంతా అతనితోపాటే

| | |
|---|---|
| **5** ఆయన మనిషికి, అతడు ఎరుగని దానిని నేర్పాడు. | عَلَّمَ الْاِنْسَانَ مَا لَمْ يَعْلَمْ ۞٥ |
| **6** అది కాదు. అసలు విషయం ఏమిటంటే మానవుడు హద్దుమీరి పోతున్నాడు. | كَلَّآ اِنَّ الْاِنْسَانَ لَيَطْغٰۤى ۞٦ |
| **7** ఎందుకంటే, తనకు ఎవరి అవసరమూ లేదన్న భావన అతనికుంది. | اَنْ رَّاٰهُ اسْتَغْنٰى ۞٧ |
| **8** నిశ్చయంగా (అందరూ) మరలిపోవలసింది నీ ప్రభువు వైపే. | اِنَّ اِلٰى رَبِّكَ الرُّجْعٰى ۞٨ |
| **9** అడ్డు తగిలేవాడిని నీవు చూశావా?[5] | اَرَءَيْتَ الَّذِىْ يَنْهٰى ۞٩ |
| **10** ఒక దాసుణ్ణి, అతను నమాజు చేస్తుండగా (అడ్డుకున్నాడు). | عَبْدًا اِذَا صَلّٰى ۞١٠ |
| **11** ఇదిగో చూడు! ఒకవేళ అతను గనక సన్మార్గాన ఉంటే[6].... | اَرَءَيْتَ اِنْ كَانَ عَلَى الْهُدٰۤى ۞١١ |
| **12** లేదా అతను భయభక్తులను గురించి ఆజ్ఞాపిస్తూ ఉన్నట్లయితే.... (అతని గురించి నీ ఉద్దేశం ఏమిటి?)[7] | اَوْ اَمَرَ بِالتَّقْوٰى ۞١٢ |

వెళ్ళిపోతుంది. అతను నోటితో చెప్పింది కూడా చాలా వరకు సురక్షితంగా ఉండదు. అయితే పెన్నుతో రాసిపెట్టింది మాత్రం (అది వృధా కాకుండా ఉన్నట్లయితే) చాలాకాలం వరకు సురక్షితంగా ఉంటుంది. ఈ 'కలము' ద్వారా వెనుకటి జాతుల గాథలు, మహనీయుల జ్ఞానసుధ చరిత్రపుటల్లో సురక్షితంగా ఉన్నాయి. దీన్నిబట్టి పెన్నుకు ఉన్న ప్రాధాన్యత ఎటువంటిదో ఊహించటం కష్టం కాదు. అందుకే అల్లాహ్ అన్నిటికన్నా ముందు 'కలము'ను సృష్టించి, ప్రాణులందరి విధివ్రాతను లిఖించమని దానికి ఆజ్ఞాపించాడు.

5. మహాప్రవక్త ముహమ్మద్ (స)కు అడ్డుతగిలే ఆ వ్యక్తి ఎవరో కాదు, ఇస్లాం బద్ధవిరోధి అయిన అబూజహలే అని ఖుర్ఆన్ వ్యాఖ్యాతలంటున్నారు. **'దాసుడు'** (అబ్దున్) అంటే ముహమ్మద్ (సఅసం).

6. అంటే – సన్మార్గాన ఉన్న ఒక వ్యక్తిని నమాజు చేయకుండా ఆపటం ముమ్మాటికీ దౌర్జన్యమే.

7. అంతిమ దైవప్రవక్త అయిన ముహమ్మద్ (స) బోధించే విషయాలు మామూలు

13 ఇదిగో చూడు! వాడేమో ధిక్కార వైఖరిని అవలంబిస్తూ, ముఖం త్రిప్పుకుని పోతుంటే...(వాడి గురించి నీ అభిప్రాయం ఏమిటి)?[8]

أَرَءَيْتَ إِن كَذَّبَ وَتَوَلَّىٰٓ ﴿١٣﴾

14 ఏమిటి, అల్లాహ్ తనను గమనిస్తున్నా డన్న విషయం అతనికి తెలియదా?[9]

أَلَمْ يَعْلَم بِأَنَّ ٱللَّهَ يَرَىٰ ﴿١٤﴾

15 కానేకాదు. ఒకవేళ వాడు గనక (తన వ్యతిరేక ధోరణిని) మానుకోకపోతే మేము వాడి నుదుటి జుత్తును పట్టి ఈడుస్తాము.[10]

كَلَّا لَئِن لَّمْ يَنتَهِ لَنَسْفَعًۢا بِٱلنَّاصِيَةِ ﴿١٥﴾

16 అబద్ధాలతో, దురంతాలతో కూడు కున్న (వాడి) నుదుటి జుత్తును![11]

نَاصِيَةٍ كَٰذِبَةٍ خَاطِئَةٍ ﴿١٦﴾

విషయాలు కావు. అవి ఏకదైవారాధన (తౌహీద్), సదాచరణ (అమలె సాలెహ్), చిత్తశుద్ధి (ఇఖ్లాస్)తో కూడుకున్న విషయాలు. వాటిద్వారా మానవ సమాజంలో ధర్మపరాయణత, దైవభీతి, పరలోక భీతి వంటి సుగుణాలు ఆవిర్భవిస్తాయి. అవి మనుషులను నరకాగ్ని నుండి కాపాడుతాయి. మరి ఇలాంటి ఉత్తమ విషయాలను నిరోధించటం సమంజసమా? వీటిని ప్రబోధించే వ్యక్తిని బెదిరించటం సహేతుకమా??

8. ముహమ్మద్ (స)ను పొద్దస్తమానం వేధిస్తూ వెంటపడిన అబూజహల్ పోకడలు మంచి వేనా? అతని పెడసరి ధోరణి వల్ల మానవతకు కలిగే ప్రయోజనం ఏమిటో చెప్పండి?

9. ఏమిటీ, సర్వోన్నత ప్రభువు అయిన అల్లాహ్ సదా తన చేష్టలను చూస్తూనే ఉంటాడని అబూజహల్‌కు తెలీదా?

10. అంటే, దైవప్రవక్త (సఅసం) పట్ల విరోధాన్ని మానుకోకపోతే, ఆయన (సఅసం) నమాజు చేస్తుండగా ఆటంకాలు సృష్టించే పనిని మానుకోకపోతే, మేము వాడి ముంగురులు పట్టి ఈడుస్తాము. హదీసులో వచ్చిన వివరాల ప్రకారం; "ముహమ్మదు గనక కాబా గృహం వద్ద నమాజు చేయటం మానుకోకపోతే నేనతని మెడపై కాలుపెట్టి తొక్కేస్తాన"ని అబూజహల్ సవాలు విసిరాడు. ఈ విషయం దైవప్రవక్త (సఅసం)కు తెలిసినప్పుడు, "అతనే గనక ఈ చేష్టకు పాల్పడితే దైవదూతలు అతన్ని పట్టుకుంటార"ని ఆయన పలికారు. (సహీహ్ బుఖారీ – అల్ అలఖ్ సూరా వ్యాఖ్యానం).

17 (కావాలంటే) వాడు తన సలహా మండలి సభ్యులను (సహాయార్థం) పిలుచు కోవచ్చు.

فَلْيَدْعُ نَادِيَهُ ﴿١٧﴾

18 మేము కూడా (నరక) భటులను పిలుస్తాము.[12]

سَنَدْعُ الزَّبَانِيَةَ ﴿١٨﴾

19 తస్మాత్ జాగ్రత్త! నువ్వు వాడి మాట వినకు. (నీ ప్రభువు సన్నిధిలో) సాష్టాంగ పడి, సామీప్యం పొందు.

كَلَّا لَا تُطِعْهُ وَاسْجُدْ وَاقْتَرِبْ ﴿١٩﴾ السجدة

11. అంటే అబూజహల్ ఇస్లాంకు వ్యతిరేకంగా సత్యవిరుద్ధమైన ప్రగల్భాలు పలికేవాడు. పైగా జంకూ గొంకూ లేకుండా పాపకార్యాలకు పాల్పడేవాడు.

12. హదీసులో వచ్చిన వివరాల ప్రకారం ఒక రోజు దైవప్రవక్త (సఅసం) కాబా గృహం వద్ద నమాజు చేస్తూ ఉన్నారు. అబూజహల్ అటు వైపుగా సాగిపోతూ, "ఓ ముహమ్మద్ (స)! ఇక్కడ నమాజు చేయరాదని నీకు చెప్పానా? లేదా?" అంటూ తీవ్రంగా మందలించాడు. అతని మాటలకు మహాప్రవక్త (సఅసం) కూడా కాస్త తీవ్రంగానే స్పందించారు. అప్పుడతను, "ముహమ్మద్ (సఅసం)! జాగ్రత్తగా ఉండు! దైవసాక్షిగా చెబుతున్నా . ఈ (మక్కా) లోయలో నా మద్దతుదారులు, సభాసదులు అందరికన్నా ఎక్కువన్న సంగతిని మరచిపోకు" అని బెదిరించాడు. ఈ సందర్భంగానే ఈ ఆయతు (వాడు తన సలహామండలి సభ్యులను పిలుచుకోవచ్చు) అవతరించింది. ఒకవేళ అతను గనక తన భజనపరులను పిలిచివుంటే అప్పటికప్పుడే దైవదూతలు అతన్ని పట్టుకుని శిక్షించి ఉండేవారని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) అభిప్రాయపడ్డారు (తిర్మిజీ, తఫ్సీర్ సూరయె ఇఖ్రా, ముస్నదె అహ్మద్ – 1/329, తఫ్సీర్ ఇబ్నె జరీర్).

సహీహ్ ముస్లిం ప్రకారం : వాడు (అబూజహల్) ముందుకు వెళ్ళి ఆయన (సఅసం) మెడపై కాలుపెట్టి తొక్కాలని సంకల్పం చేసుకున్నాడు. అంతే! మరుక్షణమే వెనక్కి తిరిగి, తన చేతులతో తనను విడిపించుకోసాగాడు. "ఏమిటి, సంగతి?" అని తనను ఎవరో అడిగితే "నాకూ – ముహమ్మద్ (సఅసం)కి మధ్య అగ్ని గుండం ఏర్పడింది. ఈ దృశ్యం ఎంతో భయంకరంగా ఉంది. నాకు వ్యతిరేకంగా ఎంతోమంది ప్రత్యక్ష మయ్యార"ని చెప్పాడు. "ఒకవేళ అతనే గనక నా జోలికి వచ్చివుంటే దైవదూతలు అతన్ని చీల్చిచెండాడి ఉండేవారు" అని మహాప్రవక్త (సఅసం) అన్నారు. (ప్రళయదిన ప్రకరణం) **'జబానియహ్'** ( زَبَانِيَة ) అంటే భటులు, కావలివాళ్ళు, ప్రత్యేక భద్రతా దళాలు అనే అర్థాలొస్తాయి.